సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 23 మే 2024 పేజీలు 8

## ఎన్నికల ఓట్ల కౌంటింగ్‌కు

# పటిష్ఠమైన ఏర్పాట్లు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జూన్,4వ తేదిన నిర్వహించే హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఏన్నికల ఓట్ల కౌంటింగ్‌ను ఎంతో పకడ్బందిగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని హైదరాబాద్ పార్లమెంట్ ఏన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అధికారులను సూచించారు. బుధవారం ఆయన అబిడ్స్ చౌరస్తాల్లోని జి.హెచ్.ఎం.సి. సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో గోషామహల్ నియోజకవర్గం (65) అసెంబ్లీ సెగ్మెట్ ఏంకోర్ డాటా ఏంట్రీ (డమ్మీ) రిహార్సల్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూన్,4న జరిగే ఓట్ల లెక్కింపును ఏన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంతో పకడ్బందిగా నిర్వహించాలని,కౌంటింగ్‌కు 14 టెబుల్స్‌ను ఏర్పాటుచేసి,కౌంటింగ్ ఏజంట్ల సమక్షంలో ఓట్ల లేక్కింపును ఏంతో పకడ్బందిగా జరగాలని ఆయన ఆదేశించారు. ఏలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టవంతమైన పోలీసు పహారాను ఏర్పాటు చేయాలన్నారు. కేవలం గుర్తింపు కార్డు ఉన్న వారికి మాత్రమే లోపలికి అనుమతించాలని, ఇతరులను ఏమాత్రం అనుమతింవచవద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నోడల్ ఏ.ఆర్.ఓ. వి. విక్టర్,డిప్యూటీ కలెక్టరు అండ్ ఏ.ఆర్.ఓ. ఎస్. విద్యాధర్, నాంపల్లి మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్,డాటా ఏంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ గూడలో ఇష్టానుసారంగా

# అక్రమ నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలోని షాబాద్ గూడలో చిన్న చిన్న గల్లీల్లో ఇష్టానుసారంగా అనుమతులు లేని నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. అడిగేవాళ్ళు లేరు. టౌన్ ప్లానింగ్ అధికారుల కళ్ళు గప్పి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. స్థానికులు ఎవరన్నా అడిగితే స్థానికంగా ఉన్న కొంతమంది బీఆర్ఎస్, చోటా మోటా గల్లీ నాయకుల అండతో ఈ పరిమితులు లేని నిర్మాణాలు కొనసాగిస్తున్నారని, మొన్నటి వరకు ఎన్నికల డ్యూటీలో ఉన్న అధికారులు పట్టించుకోకపోవడంతో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు అని స్థానికులు చెప్పకనే చెపుతున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే ఈ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకొని ఇట్లాంటి వాటిపై వెంటనే అధికారులు ఉక్కుపాదం మోపాలని స్థానికులు కోరుతున్నారు.



## కాలనీ వాసుల సమస్యలు

# త్వరగా పరిష్కరించాలి

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





ఎల్‌బి నగర్, మేజర్ న్యూస్ ; మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే వురం డివిజన్ లో హరివురి కాలనీ, జనప్రియ గార్డెన్, సరోజినీనగర్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఎమ్మెల్యే కాలనీ వాసులు, అధికారులు, నాయకుల తో కలిసి కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 2 రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి రోడ్లు గుంతల మయం అయ్యాయని , డ్రైనేజీ పొంగిపొర్లి కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , మళ్లీ వునరావృాఎతం కాకుండా చూడాలని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షపు నీరు తో తమ కాలనీ లోని ఇండ్లు మునిగిపోతున్నాయని కాలనీవాసులు ఎమ్మెల్యేకు సమస్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ ఈశ్వర్, వాటర్ వార్క్సు ఏఈ రామకృాఎష్ణ రెడ్డి, నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిల రెడ్డి,గౌడుగు శ్రీనివాస్, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, సాజిద్, రాంనర్సింహా గౌడ్, కంచర్ల శేఖర్, వెంకటేష్ గౌడ్, మహేందర్ రెడ్డి , కాలనీ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించండి

- మద్దతు తెలిపిన తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జేఏసీ
- తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జేఏసీ సభ్యుడు దమ్మి గారి కనకయ్య పిలుపు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టబద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న అలియా స్ చింతపండు నవీన్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జేఏసీ ఆర్గనైజర్ దమ్మిగారి కనకయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ జేఏసీ కోఆర్డినేటర్ వెంకటేష్ ఇంద్రపల్లి ఆధ్వర్యంలో రాష్ట్ర అడ్వకేట్ జేఏసీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ గుంపుల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, నిరుద్యోగుల భవిష్య కోసం తీన్మార్ మల్లన్న గత దశాబ్ద కాలంగా ఎన్నో పోరాటాలు ప్రాణాలు తెగించి చేశాడని అన్నారు.గత ప్రభుత్వంతో తీవ్రంగా పోరాడి జైలు జీవితం సైతం అనుభవించాడని గుర్తు చేశారు. అనంతరం పంతం రాజేష్ మాట్లాడుతూ.. తీన్మార్ మల్లన్నను గెలిపించి బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బత్తుల కృాఎష్ణ, జాయింట్ సెక్రెటరీ రామారావు, కో కన్వీనర్లు మంజుల, విజయ కుమారి,కేశవ రావు తదితరులు పాల్గొన్నారు.

# నీటి వృధాకు పాల్పడితే కఠిన చర్యలు-దర్పల్లి రాజశేఖర్ రెడ్డి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:ఇంటిముందు పైపులు పెట్టి వాకిళ్లు కడుగుతూ కార్లను కడుగుతూ రోడ్లపై విచ్చలవిడిగా నీళ్లు పోస్తున్న వాళ్ల ఇంటికి వాటర్ కనెక్షన్ ను తొలగించనున్నట్లు జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం లింగోజిగూడ డివిజన్ పరిధిలోని బృాఎందావన్ కాలనీ ,సాయిరాం నగర్ కాలనీలో ఉదయం ఇంటింటికి తిరుగుతూ ఇంటిముందు పైపుల ద్వారా నీరును పడుతున్న వారిని గుర్తించి ఇలా పోస్తే నీటి కనెక్షన్ తొలగిస్తామని హెచ్చరించారు. నీరు పోయడం వల్ల ఆ రోడ్డంతా బురదమయంగా మారుతుందని కాలినడకన వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. డివిజన్ పరిధిలో ఎవరు ఇంటిముందు పైప్ తో నీటిని పోస్తే జిహెచ్ఎంసి సిబ్బంది ద్వారా వారిని గుర్తించి ఇంటికి నీటి కనెక్షన్ తొలగించనున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో జిహెచ్ఎంసి సూపర్వైజర్ యాదయ్య కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం పాఠశాలలో ప్రవేశంకోసం దరఖాస్తుల ఆహ్వానం-ఆర్. కోటాజీ



సిటీబ్యూరో,మేజర్న్యూస్: బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకంకింద పాఠశాలల్లో ప్రవేశంకోసం అర్హులైన విద్యార్థిని,విద్యార్థులనంుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఆర్. కోటాజీ ఓ ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద హైదరాబాద్ జిల్లాకు 41 సీట్లను కేటాయించడం జరిగిందని, అందులో మూడువ తరగతినుంచి (20 )సీట్లు,5వ తరగతినందు (11)సీట్లు, 8వ తరగతినందు (10) సీట్లు కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. హైదరాబాద్ జిల్లాయందుగల గిరిజన తెగలకు విద్యార్థిని,విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కూల్నందు ప్రవేశాలకోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు ఫారములు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం,లక్డికాపూల్ జిల్లా కలెక్టరేట్లోని సిల్వర్ జూబ్లీ భవన్లోగల 4వ అంతస్థునందు ఉచితంగా దరఖాస్తు ఫారాన్ని పొందవచ్చని ఆయన చెప్పారు. దరఖాస్తు చేసుకొనుటలకు కావల్సిన ధృవీకరణ పత్రాల్లో కులం,ఆదాయ,ఆధార్ కార్డు, ప్రస్తుతం చదువుతున్న పాఠశాలనుంచి బోనాఫైడ్ సర్టిఫికేట్,పాస్పోర్ట్ సైజ్ లెటెస్ట్ ఫోటోను సమర్పించవల్సి ఉంటుందని,విద్యార్థి తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం రూ.2లక్షలకు మించకుండ ఉండాలని ఆయన తెలిపారు. అర్హులైన విద్యార్థిని,విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను జూన్,6వ తేది సాయంత్రం 5.00 గంటలలోపు దరఖాస్తులను తమ కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు. చివరి తేది తర్వాత వచ్చిన దరఖాస్తులను ఏట్టి పరిస్థితుల్లోను తీసుకోబడదని,మరింత సమాచారంకోసం ఫోన్ 7780568955, 9849995875 అనే నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# గీతమ్లో పరిశోధనా వ్యాసాలపై కార్యశాల



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతమలోని పరిశోధకులు విరివిరిగా పరిశోధనా వ్యాసాలు రాసి, వాటిని ప్రచురించేలా ప్రోత్సహించేందుకు. గాను ఈనెల 27న ఒకరోజు ఆన్ లైన్ వర్క్ షాప్ గీతం నాలెడ్జ్ రిసోర్స్ సెంటర్ (కేంద్ర గ్రంథాలయం) నిర్వహించనుంది. విద్యాసంబంధ ప్రచురణలు, పరిశోధనలలో విశ్వవ్యాప్తంగా పేరొందిన విలే దీనిని నిర్వహిస్తుందని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో గీతం కేంద్ర గ్రంథాలయఅధికారులు పేర్కొన్నారు. విలే వినియోగదారుల శిక్షణ మేనేజర్ కిమ్ సా ప్రధాన వక్తగా వ్యవహరిస్తారని తెలిపారు .గీతమతో అనుబంధంగా ఉన్న పరిశోధకులంతా ఈ ఒకరోజు కార్యశాలలో పాల్గొనవచ్చన్నారు. విలేతో గీతం చేసుకున్న అవగాహన మేరకు, సరిశోధకులు ఎటువంటి ఖర్చు లేకుండా విలే హైబ్రీడ్ జర్నళ్లలో తను పరిశోధనా వ్యాసాలను ప్రచురించవచ్చని తెలిపారు. ఈ కార్యశాలలో పాల్గొనేవారికి తమ వ్యాసాలు ప్రచురించే పద్ధతి, వాటిపై సమీక్ష నాటి ఆమోదం కోసం సమర్పించాల్సిన పత్రాలు వంటి వాటి గురించి మార్గనిర్దేశనం చేస్తారని వివరించారు. ఓపెన్ యాక్సెస్లో (బహిరంగంగా అందుబాటులో ఉండేలా) ప్రచురించడం వల్ల ఒనగూరే ప్రయోజనాలను, ఇతర అంశాలను కూడా అందులో పాల్గొనే పరిశోధకులకు వివరిస్తారని తెలియజేశారు. ఈ వర్క్ షాప్ ముగింపులో సందేహాల నివృాఎత్తి కోసం చివర్లో తగిన సమయం కేటాయిస్తానున్నారు.ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, ఇతర్రతా వివరాల కోసం గీతం నాలెడ్జ్ సెంటర్ అధికారులను సంప్రదించాలని సూచించారు.

## ఓయూ ఇన్చార్జి విసి దాన కిషోర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ భీమా

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఉస్మానియా యూనివర్సిటీ ఇన్చార్జి వీసీగా నియమితులైన ఐఏఎస్ దాన కిషోర్ ను నిజాం కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్, ప్రొఫెసర్ భీమా బుధవారం కళాశాల సిబ్బందితో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఓయూ అనుబంధ కళాశాలల్లో విద్య ,మౌలిక వసతులు అభివృాఎద్ధి చెందాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించే నూతన కోర్సులతో కళాశాలలన్నీ తమరి మార్గదర్శకత్వంలో ప్రగతి పథంలో నడవాలని కోరినట్లు తెలిపారు.



# వాణిప్రదీపకు సత్కారం



ప్రకాశం ఇనిస్టిట్యూట్ సెక్రటరీ ,సామాజిక సేవకురాలు వాణిప్రదీప్ను ఆత్మీయంగా సత్కరించారు రెడ్క్రాస్ సొసైటీ నిర్వాహకుడు మామిడి భీమారెడ్డి తన కార్యాలయంలో వాణిప్రదీను ఆమె చేస్తున్న సామాజిక సేవ, రెడ్క్రాస్ సొసైటీకి అందిస్తున్న సేవలు, ప్రకాశం ఇనిస్టిట్యూట్ ద్వారా అందిస్తున్న విద్యాసేవల కు గాను ఈ ఆత్మీయసత్కారం అందించారు

**-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్**

## గ్లోబల్ నావిగేటర్స్ కన్సల్టెన్సీ కంపెనీని ప్రారంభించిన బండారి లక్ష్మా రెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్.. గ్లోబల్ నావిగేటర్స్ కన్సల్టెన్సీ కంపెనీ నీ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ బయట దేశాలకు వెళ్లి చదువుకోవడానికి ఇలాంటి కన్సల్టెన్సీ ఉపయోగపడుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమము లో మల్లాపూర్ కార్పొరేటర్ -పన్నాల దేవేందర్ రెడ్డి ,హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్ , పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు ,శివ తదితరులు పాల్గోన్నారు .

# చిన్ననాటి మిత్రుడిని పరామర్శించిన కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలో చిన్ననాటి మిత్రులు ఆగం నర్సింగ్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృాఎతి చెందారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ వారి నివాశానికి వెళ్లి మిత్రుడు ఆగం నర్సింగ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంజిత్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, నర్సింగ్ రావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు ముదారవు రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీనిధి అపార్ట్మెంట్లో భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ హారిక దంపతుల వివాహ వార్షికోత్సవ దినోత్సవ సందర్భంగా పూలమాలలు వేసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్నవారు ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్ గారు గాంధీనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్, ఆకుల శ్రీనివాస్,వున్న సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్ గుప్త,పాశం రవి,ముచ్చ కుర్తి ప్రభాకర్,పి సుధాకర్, పి మోహన్,డైని, గోవింద్,ఆనంద్ కుమార్,ఎం భాస్కర్,సంపత్ గౌడ్, పాండు,కావాడిగుడ డివిజన్ అధ్యక్షుడు వళ్ళలా శ్యామ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు **:ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## క్రీడాకారులకు క్రికెట్ మ్యాట్ అందజేత



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో ఉచిత క్రికెట్ శిక్షణ పొందుతున్న విద్యార్థులకు బుధవారం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ మ్యాట్ ను అందజేశారు. ఈ సందర్భంగా మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రీడల్లో రాణించాలని ఆయన సూచించారు, లక్ష్యంతో సాధన చేస్తే ఏదైనా సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## కళాశాల దోస్త్ అడ్మిషన్ బ్రోచర్ ఆవిష్కరణ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా అధ్యక్షతన కళాశాల అడ్మిషన్ బ్రోచర్ను బుధవారం ఆవిష్కరించారు. దోస్త్ అడ్మిషనిలో భాగంగా కళాశాల అధ్యాపకులు ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేసి కోర్సులకు సంబంధించిన సమాచారాన్ని, సౌకర్యాలను వివరించారు. అలాగే బైపిసి ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులకు అప్లైడి న్యూట్రిషన్, బయోటెక్నాలజీ కొరులను విద్యార్థులు వినియోగించుకోగలరన్నారు. దోస్త్ అడ్మిషన్లో ఏమైన సందేహాలు ఉంటే కళాశాల ఆకాడమిక్ కో- ఆర్డినేటర్ డాక్టర్. డి. శ్రీపతి నాయుడు, దోస్త్ కో- ఆర్డినేటర్ హరిబాబు ఫోన్ నెంబర్ 8008259315, టెక్నికల్ అసిస్టెంట్ అనిల్ కుమార్ ఫోన్ 8919705736 లకు సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. షేర్ కలందర్ బాషా తెలియజేశారు.

## సబ్సిడీపై జీలుగ విత్తనాలు



**వంగూరు మేజర్ న్యూస్ :** సబ్సిడీపై 15 %న% ఆగ్రోస్ రకం జీలుగ విత్తనాలు మండల కేంద్రంలో అందుబాటులో ఉన్నట్టు ఏవో తానూజా తెలిపారు. 30కిలోల బ్యాగు ధర 1116 రూపాయలకు ఒక రైతుకు ఒక బ్యాగు చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువు మాదిరిగా జీలుగ విత్తనాలు ఎకరాకు 10 కిలోల చొప్పున 30 కిలోల బ్యాగు 3 ఎకరాలకు సరిపోతుందని తెలిపారు. అదేవిధంగా ఈనెల 24వ తేదీన రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే ఉద్దేశంతో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం పాలెం వారు విత్తన మేళాను నిర్వహించి నాణ్యమైన విత్తన రకాలను విక్రయానికి అందుబాటులో ఉంచడంతో పాటు పంటల సమగ్ర సమాచారం గురించి శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇట్టి అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

## రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించాలి
## - మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి



**కోయిలకొండ మేజర్న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ వెంటనే చెల్లించాలని కొత్త లాబాద్ మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి మాట్లాడుతూ, సన్న రకం వడ్లకు ఎక్కువ రేటు పలుకుతుంది, దొడ్డు రకం వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలని తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకొని రైతు సంక్షేమానికి కృషి చేయాలని ఆయన కోరారు.

# గిరిజనుల్లో భక్తిభావం నాకెంతో నచ్చింది..

- గిరిజన వేషధారణ ధరించి.. పలువురిని ఆకట్టుకున్న అభిమన్యుడు
- గిరిజన చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తూ.. పూజల్లో పాల్గొన్న అభిమన్యు రెడ్డి





**రాజాపూర్, మేజర్న్యూస్:** గిరిజనుల్లో ఉన్న భక్తి భావం, వారి సాంప్రదాయాలు తనకెంతో నచ్చాయని బీఆర్ఎస్ యువనేత చింౘోడు అభిమన్యు రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి రాజాపూర్ మండల పరిధిలోని కొర్ర తండా గ్రామపంచాయతీలో గల బదిలీ తండాలో నిర్వహించిన శ్రీ కాళికాదేవి, తుల్జా భవాని మాత ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ... బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ బంజారాలకు హితబోధ చేసిన మహోన్నతమైన వ్యక్తి 'సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్' అని అన్నారు. స్థిరనివాసం ఆవశ్యకతను తెలిపి, బంజారా జాతిని మూఢనమ్మకాల నుంచి హింసా, మద్యపానం మొదలగు వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని బంజారాల గురువు 'సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్' హితోపదేశం చేసి గిరిజనుల్లో భక్తి భావాన్ని పెంపొందేందుకు కృషి చేశారన్నారు. అంతకుముందు అమ్మవార్ల ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరైన అభిమన్యు రెడ్డికి గిరిజన నాయకులు తమ వేషధారణను అలంకరించారు. గిరిజన వేషధారణను ధరించిన అభిమన్యు రెడ్డి గిరిజన చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారితో సెల్ఫీలు దిగారు. అనంతరం అమ్మవార్లను దర్శించుకుని గిరిజనుల ఆటా, పాటలను తిలకించారు. గిరిజనుల ఆరాధ్య దైవంగా పిలువబడే పలు పండుగల విశిష్టత గురించి పలువురు గిరిజనులు అభిమన్యు రెడ్డికి తెలియజేశారు. అమ్మవార్ల పూజ కార్యక్రమాలకు ఆహ్వానించగానే విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం తమకేంతో సంతోషంగా ఉందని పలువురు గిరిజనులు అభిమన్యు రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ అమ్మవార్ల పూజ కార్యక్రమాల్లో పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, గిరిజన నాయకులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఏఎస్ఐ ఆంజనేయులు



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మరియు సైబర్ నేరాగళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రజలకు, పోలీసులు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ. ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని గంజాయి డ్రగ్స్ మద్యం, ధూమపానం మొదలైనవి వాడటం వలన మానసిక శారీరక సమస్యలతో పాటు ఆర్థిక సమస్యలు ఏర్పడి దొంగతనాలకు పాల్పడి తద్వారా ఆసాంఘిక కార్యకలాపాలు, జల్సాలు చేస్తూ చివరికి ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. ప్రజలు మత్తుప్రదార్థాలకు ఆకర్షితులై బానిసలు కావడం జరుగుతుంది. అలాంటి వాటికి దూరంగా ఉండి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని వాట్సాప్, ఫేస్బుక్ లో వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని, తక్కువ ధరకే ఆన్లైన్లో వస్తువులు దొరుకుతున్నాయని చాలామంది తెలియకుండా డబ్బులు పంపించడం జరుగుతుంది. ఆన్లైన్ రుణ యాప్స్ నుండి డౌన్లోడ్ చేసుకుని లోన్స్ తీసుకోవడం వలన వాళ్లు పెట్టే బాధలకు భరించలేక చాలామంది చనిపోవడం జరుగుతుందని, అలాగే అపరిచిత వ్యక్తులు నుండి వచ్చే వీడియో కాల్స్ ఎత్తరాదని వారు న్యూడ్ గా వీడియో కాల్స్ చేసి రికార్డు చేసి డబ్బులు కోసం అలాంటి మోసం చేస్తున్నారని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండి తోటి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. సైబర్ నేరాలు నుండి మోసపోతే వెంటనే 1930, 100 డయల్ కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, కానిస్టేబుల్స్ గోపాల్, సృజన, హెచ్.జి శ్రీనివాసులు, ప్రజలు, పాల్గొన్నారు

# స్వర్గీయ భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు



**నవాబ్పేట మేజర్న్యూస్ :** స్వర్గీయ భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ నరేంద్ర చంద్ర ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ చంద్ర మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ స్వాతంత్ర సమరయోధుడని ఆనాటి కాలంలో ఉన్నత వర్గానికి చెందిన ఆర్యులు దళితుల పట్ల అణిచివేత ధోరణి అవలంబించారని, అది వ్యతిరేకించిన ఆయన దళితులను ఆది హిందువులుగా చెప్పుకోవాలని సూచించారు.ఆ కాలంలో దళితుల జీవనాధారం కోసం అత్యంత ప్రజాదారణ పొందిన వస్తువులను తయారు చేసేటందుకు 1960లో జగన్ మిత్రమండలి అనే ఒక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు అంటరానితనాన్ని రూపుమాపే. ప్రయత్నంలో భాగంగా సామూహిక భోజనాలను ఏర్పాటు చేసిన వ్యక్తి అని అన్నదానం కన్నా అక్షరధానమే గొప్పదని భావించి,దళిత విద్యార్థులకు చదువు చెప్పేటందుకు ఆనాటి నిజాం నవాబును ఒప్పించి ప్రత్యేకమైనటువంటి పాఠశాలలను ఏర్పాటు చేసినటువంటి గొప్ప వ్యక్తి అని, ఇప్పటికీ ఆ పాఠశాలలు హైదరాబాదులో నడుస్తున్నాయని తెలియజేశారు. సమాజంలో ఉన్న జోగిని వ్యవస్థను వ్యతిరేకిచ్చినటువంటి మొట్టమొదటి వ్యక్తి అని ఇలాంటి గొప్ప వ్యక్తికి ఈనాడు మనమందరం జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాములు ,శ్రీనివాసులు, రాఘవేందర్, శరభలింగం, అవినాష్, వినోద్, జగదీష్ రజిత, శకుంతల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆల్వాల్ కానాజిగూడలో మరకత శ్రీ లక్ష్మి గణపతికి ప్రత్యేక పూజలు

## ఆలయాభివృద్ధికి దాతలు ముందుకు రండి. డా. మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : భక్తుల కొంగుబంగారమై, భక్తులు సర్వభిష్టాలను నెరవేరుస్తూ విరాజి ల్లుతున్న మరకత శ్రీ లక్ష్మి గణపతి కి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థపకులు డా. మోత్కుర్ సత్యనారాష్యన శాస్త్రి తెలిపారు. వేకువ జామునే సుప్రభాత సేవ,32 ఔషధిక్రుత ద్రావ్యాలతో విశేష అభిషేకం, మొదకములు, తేనే, మళ్ళీ, తామార వువ్వులతో గణపతి మూలమంత్రం, మహాలక్ష్మి హోమము ఇత్యాది వూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆలయం లో ఇంకా ఎన్నో అభివృాఎద్ధి కార్యక్రమాలను చేపట్టవలసి ఉన్నదని, అందులో ముఖ్యంగా నిత్య కళ్యాణం కోసం కళ్యాణ మంటపం, సంకట హర చతుర్థి రోజు నిర్వహించే తెప్పోత్సవం కోసం కోనేరు ఏర్పాటు, భక్తులకు గెస్ట్ హౌస్ లాంటి వాటిని నిర్మించేందుకు భక్తులు సహాయ సహకారాలను అందించాలని కోరారు. గెస్ట్ హౌస్ నిర్మించేందుకు భూషకరణ జరుగుతుందన్నారు. యధావిధిగా 5000 మందికి అన్న, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించేందుకు భక్తులు విరాళాలు, వస్తు రూపేణా గాని, నగదు రూపేనా గాని సమర్పించేందుకు ఆలయంలో సంప్రదించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయారెడ్డి చొరవతో కబ్జాను తొలగించిన జిహెచ్ఎంసి అధికారులు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; విజయారెడ్డి చొరవ తో ప్రభుత్వ భూమిలో కబ్జాను జిహెచ్ఎంసి అధికారులు తొలగించారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఉదయ నగర్ రోడ్ నెంబర్ 11 బంజారాహిల్స్ లో ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ స్థలమని సూచిక బోర్డు ఉన్నప్పటికీని చుట్టుపక్క వాళ్ళు కబ్జా చేస్తుండగా బస్తీ వాసులు టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి దృాఎష్టికి తీసుకువెళ్లారు. వెంటనే విజయారెడ్డి ఆ ప్రాంతాన్ని సందర్శించి అదే విషయాన్ని జిహెచ్ఎంసి అధికారులకు తెలియజేయడం జరిగింది. జిహెచ్ఎంసి అధికారులు బుధవారం వచ్చి క కబ్జాను తొలగించారు.

# బిట్స్ పిలానీ, వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ నుండి ఉన్నత చదువులకు అడ్మిషన్స్

## ఎంటెక్ , ఎంబిఏ, ఎంఎస్సి, బి.టెక్. ప్రోగ్రామ్‌ల యొక్క విస్తృత పోర్ట్‌ఫోలియోలో నమోదుకు అవకాశం

హైదరాబాద్, మేజర్ న్యూస్: బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (బిట్స్ ), పిలానీ యొక్క వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్స్ విభాగం, వర్కింగ్ ప్రొఫెషనల్స్కి అడ్వాన్స్డ టెక్నాలజీ, ఇంజనీరింగ్, మేనేజ్మెంట్ డొమైన్లలో విస్తృాఎత శ్రేణిలో ఎంటెక్., ఎంబీఏ , ఎంఎస్సి బిటెక్ ప్రోగ్రామ్లలో చేరేందుకు అడ్మిషన్లను ప్రారంభించింది. దాదావు 45,000 కంటే ఎక్కువ మంది వర్కింగ్ ప్రొఫెషనల్స్ ప్రస్తుతం బిట్స్ పిలానీ వర్కింగ్ ప్రొఫెషనల్స్కి అడ్వాన్స్డ టెక్నాలజీ అందించే వివిధ ప్రోగ్రామ్లను తమ ఉద్యోగాలతో పాటు ఎలాంటి కెరీర్ విరామం లేకుండా కొనసాగిస్తున్నారు. ఈ ప్రోగ్రామ్ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జూన్ 17, 2024. ఈ పోర్ట్ఫోలియో (ప్రస్తుతం అడ్మిషన్లు తెరవబడి ఉన్నాయి) లో 15 ఎంటెక్., 8 ఎంబీఏ , 3 బి టెక్ , 3 పిజి డిప్లొమా, 1 పిజి సర్టిఫికేట్, 2 ఎంఎస్సి ప్రోగ్రామ్స్ వున్నాయి. చాలా వరకూ ఆధునిక వ్యాపారాలు తమ వ్యాపార నమూనాలను తిరిగి ఆవిష్కరించడానికి, తమ ఉత్పత్తులు లేదా సేవలను గణనీయంగా మార్చే ప్రయత్నంలో నిరంతర ఆవిష్కరణలు , డిజిటల్ సాంకేతికతలు అవసరం. ఈ కార్యక్రమాలన్నీ కేవలం విద్యావేత్తల నుండి మాత్రమే కాకుండా పరిశ్రమ భాగస్వాముల నుండి కూడా ఇన్పుట్లు, ఫీడ్బ్యాక్తో రూపొందించబడ్డాయి. దీనివల్ల వర్కింగ్ ప్రొఫెషనల్స్కు తాము ఎంచుకున్న వృాఎత్తిలో సంబంధితంగా ఉండటానికి, తమ స్వంత కెరీర్లలో ఎదగడానికి, వ్యాపార అవసరాలను తీర్చడానికి , చివరికి తమ సంబంధిత సంస్థలు/పరిశ్రమలకు కూడా అర్థవంతమైన ప్రభావాన్ని చూపడంలో సహాయపడుతుంది. ఐటి , తయారీ రంగం , ఆటోమోటివ్, ఫార్మా మరియు ఇతర ఇంజనీరింగ్ డొమైన్లలో ప్రోగ్రామ్లు ఐటి పరిశ్రమలో పనిచేసే నివుణులు విస్తృాఎత శ్రేణిలో ఎంటెక్ కోర్సుల నుండి ఎంచుకోవచ్చు. వీటిలో సాఫ్ట్వేర్ సిస్టమ్స్, సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ మరియు క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాలలో ప్రోగ్రామ్లు వున్నాయి. ఎలక్ట్రానిక్స్ డొమైన్లో పనిచేస్తున్న వారు మైక్రోఎలక్ట్రానిక్స్ మరియు ఎంబెడెడ్ సిస్టమ్స్ వంటి రంగాలలో ప్రోగ్రామ్లలో ఎంటెక్ ను అభ్యసించడాన్ని పరిగణించవచ్చు.. అదేవిధంగా, ఆటోమోటివ్, తయారీ, ఎన్విరాన్మెంటల్ సైన్స్ లేదా ఫార్మా రంగాలపై ఆసక్తి ఉన్న ఇంజనీర్లు ఆటోమోటివ్ ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్ ఇంజినీరింగ్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీరింగ్ మొదలైన వాటిలో ఎంటెక్ ప్రోగ్రామ్లు ఎంచుకోవచ్చు. ఈ ఎంటెక్ ప్రోగ్రామ్లతో పాటుగా తమ అర్హతను బట్టి, మూడు బిటెక్ ప్రోగ్రామ్స్ – ఇంజనీరింగ్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ మరియు ప్రాసెస్ ఇంజనీరింగ్లో ప్రోగ్రామ్లు నుండి కూడా ఎంచుకోవచ్చు. మేనేజ్మెంట్ మరియు టెక్నో–మేనేజ్మెంట్ ఏరియాలలో ప్రోగ్రామ్లు ఒక ప్రొఫెషనల్ సాఫ్ట్వేర్, కన్సల్టింగ్ లేదా ఉత్పాదక సంస్థ కోసం పనిచేస్తున్నా, వ్యాపార లక్ష్యాలు ప్రధానం గా వ్యక్తులు, ప్రక్రియలు/లేదా సాంకేతికతలు సమర్థవంతమైన నిర్వహణ చుట్టూ తిరుగుతాయి. ఈ ప్రోగ్రామ్లు అకౌంటింగ్, ఫైనాన్స్, ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్, మార్కెటింగ్, హెచ్ఆర్, స్ట్రాటజీ మరియు ఆపరేషన్స్, ఇ–కామర్స్, డిజిటల్ బిజినెస్ డిజైన్, డిజిటల్ బిజినెస్ కోసం వ్యూహాలు, డిజిటల్ కస్టమర్ ఎక్స్పీరియన్స్ మేనేజ్మెంట్, డిజిటల్ టెక్నాలజీస్, అనలిటిక్స్ వంటి వివిధ అంశాలలో వారి నైవుణ్య అవసరాలను తీర్చడంలో నివుణులకు సహాయపడతాయి.

# మజ్జిగ పంపిణీ



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సరూర్ నగర్ డివిజన్ లోని వెంకటేశ్వరా కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బంగారు సందీప్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాటసారులు అధిక సంఖ్యలో పాల్గొని మజ్జిగను సేకరించి సేద తీరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ బాటసారుల దాహర్తి నీ తీర్చడానికి చలివెంద్రాలు చాలా ఉపయోగపడతాయని, వారిని దృాఎష్టిలో ఉంచుకొని ఈ కేంద్రం వద్ద మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి పి వి ఎస్ ప్రసాద్,కోశాధికారి సాయి కిరణ్, మధుసూదన్ రెడ్డి, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలలో డాగ్ క్యాచ్ సిబ్బందితో నిత్య పర్యవేక్షణ

## కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :కాలనీలో కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతుండటంతో ప్రజలు చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇకముందు అలాంటి పరిస్థితులు లేకుండా డాగ్ క్యాచింగ్ సిబ్బంది సహకారంతో కుక్కలను పట్టిస్తున్నట్లు జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం డివిజన్ పరిధిలోని బృాఎందావన్ కాలనీలో డాగ్ క్యాచింగ్ సిబ్బంది సహకారంతో కుక్కలను పట్టించినట్లు తెలిపారు. ఇకముందు ఏ కాలనీలో ఎక్కువ కుక్కలు బయట తిరిగినట్లు ఎవరినైనా ఇబ్బందులు పెట్టినట్లు ఉంటే తన దృాఎష్టికి తెచ్చిన వెంటనే అట్టి కుక్కలను డాగ్ క్యాచింగ్ సిబ్బందికి పట్టించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# 'దర్శక శిరోమణి' రేలంగి నరసింహారావు



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : శృతిలయ ఫౌండేషన్ గాయని ఆమని , సీల్‌వెల్ కార్పొరేషన్ బండారు సుబ్బారావు ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి రవీంద్రభారతిలో జరిగింది.సీల్‌వెల్ సినీ సుస్వరాలు–56 వీనుల విందుగా సాగాయి.ప్రముఖ హీరో రేలంగి నరసింహారావుకి 'దాసరి' దర్శక శిరోమణి పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని పురస్కరించుకుని 100మంది గాయనీ గాయకులచే జనగణమణ జాతీయ గీతాలాపన నిర్వహించారు. బండారుసుబ్బారావు సీల్‌వెల్ కార్పొరేషన్ సీఈఓ, పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ కోలేటి దామోదర్ ,రామకృష్ణ, ఎస్‌సి శ్రీనివాస్,డా.ఆనందరావు,డా.కుసుమభోగరాజు,జర్నలిస్టు మహ్మద్ రఫీ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.ప్రఖ్యాజయశ్రీ,కే.నిహారికా సాయిగౌడ్ ,ఏ.శివజ్యోతి పాల్గొన్నారు.

# వీసీ 'తంగెడ'కు 'బీవీఆర్' ఆత్మీయ సత్కారం



బాచ్‌పల్లిలో 100 ఎకరాల్లో తెలుగు విశ్వవిద్యాలయాన్ని తీసుకు రావడ ంలో వీసీ ఆచార్య తంగెడ కిషన్ రావు కీలకపాత్రపోషి ంచారని బీవీ ఆర్ అభినందించారు 'తంగెడ' వీడ్కో లు సభ లో తెలంగాణ తల్లి రూప శిల్పి బైరోజు వెంకటర మణా చారి(బీవీఆర్ చారి)ప్రసం గించారు. కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన తెలుగు విశ్వవిద్యాలయం 11వ వీసీ తంగెడ కిషన్‌రావు అని బీవీఆర్ కీర్తించారు. అన్నిశాఖల శాఖాధిపతులు, వరంగల్, శ్రీశైలం, రాజమండ్రి ప్రాంగణాల అధిపతులు సిబ్బంది ఈ వీడ్కోలు సభలో పాల్గొన్నారు.సభకు రిజిస్ట్రార్ భట్టు రమేశ్ అధ్యక్షత వహించారు.వీసీ తంగెడ కిషన్ రావు వీసీగా చారిత్రిత్మాక పాత్ర పోషించి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తిని మరింత పెంచారని బీవీఆర్ పేర్కొన్నారు.వీసీకి వీడ్కోలు సభలో బీవీఆర్ తంగెడను ఆత్మీయంగా సత్కరించి అభినందించారు. **–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

# డ్రింక్ ప్రైమ్ ప్రీమియర్ లీగ్' ప్రారంభం


**- లక్ష ప్రైజ్ మనీతో మెగా క్రికెట్ ఈవెంట్**

**- జూన్ 5న ముగియనున్న రిజిస్ట్రేషన్**




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో వాటర్ ప్యూరిఫైయర్ పరిశ్రమలో సుదీర్ఘకాలంగా ఉన్న డ్రింక్ ప్రైమ్ 'డ్రింక్రైమ్ ప్రీమియర్ లీగ్' డీపీఎల్ పేరుతో మెగా క్రికెట్ ఈవెంట్ను ప్రారంభించింది. క్రికెట్ను ఇష్టపడే వారు ఎవరైనా (డ్రింక్రైమ్ సబ్స్క్రైబర్/సబ్స్క్రైబర్ కానివారు), ఆరుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఆటగాళ్లతో కూడిన జట్టును కలిగి ఉన్నవారు రిజిస్టర్ చేసుకోవచ్చు. ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఈ రిజిస్ట్రేషన్ జూన్ 5న ముగుస్తుంది. జూన్ 9, 2024 (ఆదివారం) హైదరాబాద్లో జరిగే ఫైనల్లో షార్ట్లిస్ట్ చేయబడతారు. సొంత క్రికెట్ జట్టుతో ట్రోఫీని గెలవడానికి సిద్ధంగా ఉన్న వారు ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. లక్ష రూపాయల ప్రైజ్ మనీ కలదు. అత్యుత్తమ బ్యాట్స్మన్, బౌలర్ ఒక్కొక్కరికి రూ. పది వేల రూపాయలు ఇవ్వనున్నారు. భారతదేశవు మొదటి ఇంటర్ – అపార్ట్మెంట్/ఇంటర్ – లోకాలిటీ క్రికెట్ టోర్నమెంట్ ఇది.డీపీఎల్ అనేది వన్ డే క్రికెట్ టోర్నమెంట్ మాత్రమే కాదు. షార్ట్లిస్ట్ చేయబడిన జట్ల కుటుంబాలకు ఉచితంగా పిక్నిక్ కూడా ఉంటుంది. ఈవెంట్లో పిల్లల కోసం ఉత్తేజకరమైన కార్యకలాపాలు ఉంటాయి. వృాఎద్ధుల కోసం గేమ్లు ఉన్నాయి. మెగా ఈవెంట్ జరిగే ప్రదేశానికి ఉచిత ప్రయాణం కలదు. మ్యాచ్ ఆడేందుకు అవసరమైన సామగ్రిని అందజేయనున్నారు.

# సాహితీ చంద్రిక ఆవిష్కరణ



ముషీరాబాద్ రవీంద్రభారతి మేజర్ న్యూస్ : పింగలి లక్ష్మీకాంతం శిష్యురాలు డాక్టర్.పులిగడ్డ విజయ లక్ష్మి కావడం విశేషమని ఓలేటి పార్వతీశం అన్నారు.రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్.కేవీ రమణా చారి సాహితీ చంద్రిక - పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ఇది అక్షరా నంద చంద్రిక అన్నారు.పట్టుదలతో చదువుకుని తెలుగు సాహిత్యం లో రానించడం విశేషమని నేటికీ రచనలు కొనసాగించడం గొప్ప జీవ లక్షణమని అన్నారు.ఆద్యాత్మిక సంచికలకు నేటికీ వ్యాసాలు రాయడం ఈ పులిబిడ్డ విశేషమని కెవీ అన్నారు.విజయ లక్ష్మిరాసిన వ్యాసాలు గొప్పగా వున్నాయని ఆలోచన కల్గిస్తున్నాయన్నారు.వృ ఎధాప్యం శాపమా? అనే అంశం పై రాసిన వ్యాసం గూర్చి కేవీ ప్రసంగించారు. మంచివ్యాసాలు ఈ ఆనంద చంద్రికలో ఉనాయన్నారు.పాకెట్ సైజ్ లో పుస్తకాలు రావాలని భక్తి దేశ భక్తి పుస్తకాలు రావాలని సూచించారు.ప్రభుత్వాలు పూనుకోవాలని కోరారు.డాక్టర్ ఎమ్ దత్తాత్రేయ శర్మ ఆచార్య వెలుదండ నిత్యానందరావు డాక్టర్ శంకర నారాయణ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.బండారుపల్లి రామచంద్ర రావు రఘుశ్రీ డాక్టర్ లలిత వాణి - సాహితీ జిగీష సంస్థ పాల్గొన్నారు.

## మహ్మద్ క్యాప్ మార్ట్ స్కూల్,కాలేజ్ బ్యాగ్స్ ఎక్స్‌పో



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని మదీనా సర్కిల్లోనున్న శతాబ్ది నాటి మహ్మద్ క్యాప్ మార్ట్ షోరూమ్ లో స్కూల్ మరియు కాలేజ్ బ్యాగ్స్ ఎక్స్పో ప్రారంభమైంది. ఇందులో భాగంగా బుధవారంనాడు షోరుంలో వివిధ బ్రాండ్ల పాఠశాల, కళాశాల బ్యాగ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యార్థులను ఆకట్టుకొనే రీతిలో ఈ బ్యాగ్ లను షోరూం నిర్వహాకులు తీసుకొచ్చారు. దీంతో ఈ బ్యాగ్ ల కొనుగోలుకు కస్టమర్ల కూడా ఎంతో ఉత్సాహం చూపారు. వివిధ కలర్స్ లో ఆకట్టుకొనే రీతిలో ఈ బ్యాగ్ లు ఉండటం విశేషం. ఈ సందర్భంగా మహ్మద్ క్యాప్ మార్ట్ స్టోర్ మేనేజింగ్ డైరెక్టర్ మహ్మద్ ఇలియాస్ బుఖారీ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ లైట్ వెయిట్, బ్రాండెడ్ బ్యాగులు రూ. 250 నుండి రూ.3500 రూపాయల వరకు వివిధ ధరల శ్రేణిలో ఆకట్టుకొనే బ్యాగ్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఏ షోరూంలో ఇవ్వని రీతిలో సరసమైన దరల్లో వీటిని తాము కస్టమర్లకు అందిస్తున్నామని ఆయన వెల్లడించారు.

## ఘనంగా దినేష్ జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అభిమాని దినేష్ బుధవారం తన పుట్టినరోజు సందర్భంగా కే. ఎస్.ఆర్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి దినేష్ ని శాలువాతో సత్కరించి, ఆశీస్సులు అందించిన అనంతరం కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిత్య ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తున్న తన అభిమానులకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1 వాసులు దాస్, సంతోష్, దయానంద్, సునీల్, సమద్, నాని, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సర్వే యొక్క రెండవ ఎడిషన్‌ను విడుదల చేసిన హెూం క్రెడిట్ ఇండియా

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రముఖ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్స్ ప్రొవైడర్ యొక్క స్థానిక విభాగమైన హోమ్ క్రెడిట్ ఇండియా (హెచ్.సి.ఐ.ఎన్), తన అంతర్గత వార్షిక వినియోగదారుల సర్వే యొక్క రెండవ ఎడిషన్ను విడుదల చేసింది ది గ్రేట్ ఇండియన్ వాలెట్ స్టడీ: కీలకమైన ఆర్థిక అంశాల పట్ల వినియోగదారు ప్రవర్తన.ఢిల్లీ-ఎన్.సి.ఆర్, ముంబై, కోల్కతా, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్, పూణే, లక్నో, జైపూర్, భోపాల్, పాట్నా, రాంచీ, చండీగఢ్, డెహ్రాడూన్, లూథియానా మరియు కొచ్చితో సహా 17 నగరాల్లో గ్రేట్ ఇండియన్ వాలెట్ అధ్యయనం నిర్వహించబడింది. 18-55 సంవత్సరాల వయస్సుగల ప్రజలు, వారి అధ్యయనం కోసం శాంపుల్ సైజు సుమారుగా 2500 మంది, వారి వార్షిక ఆదాయం రూ. 2 లక్షల నుండి రూ. 5 లక్షల మధ్య ఉంటుందని అంచనా.కనుగొన్న విషయాలపై మాట్లాడుతూ, హోమ్ క్రెడిట్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ ఆశిష్ తివారీ ఇలా అన్నారు: గ్రేట్ ఇండియన్ వాలెట్ అధ్యయనం మా దిక్సూచిగా పనిచేస్తుంది, ప్రతి సంవత్సరం వినియోగదారుల ఆర్థిక ప్రవర్తన తీరు యొక్క సంక్లిష్టమైన వివరణాత్మక దృశ్యం ద్వారా మాకు మార్గనిర్దేశం చేస్తుంది. అంతర్లీనంగా ఉన్న వివిధ ప్రవర్తనా ధోరణులను పరిశోధించడం ద్వారా, మేము గృహ ఆర్థిక స్థిరత్వం మరియు ఆర్థిక లావాదేవీలలో సాంకేతికతతో ముడిపడి ఉన్న సంభావ్య ప్రమాదాలపై విలువైన లోలోపలి పరిజ్ఞానాన్ని పొందుతాము. ఈ సంవత్సరం అధ్యయనం బలమైన ఆర్థిక వృద్ధి కారణంగా అర్బన్ మరియు సెమీ-అర్బన్ వినియోగదారులలో మొత్తం ఆర్థిక శ్రేయస్సులో పెరుగుదలను ప్రతిబింబిస్తుంది, వివిధ జనాభా మరియు ఇతర విభాగాలలో వినియోగదారుల మనోభావాలు, వివిధ ఖర్చు విధానాలు మరియు వారి పొదుపు అలవాట్లపై స్పష్టమైన అంతర్దృష్టిని తెలియ జేస్తుంది.ది గ్రేట్ ఇండియన్ వాలెట్ అధ్యయనాల అంచనా ప్రకారం, ప్రస్తుత స్థితి మరియు భవిష్యత్తు అవగాహన అంచనా ప్రకారం, అర్బన్ మరియు సెమీ-అర్బన్ వినియోగదారుల మధ్య ఆర్థిక సంక్షేమ సూచిక గత సంవత్సరం కంటే పెరిగింది. 52% మంది వినియోగదారులు తమ ఆదాయం గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరంలో పెరిగిందని చెప్పారు, అయితే 74% మంది వినియోగదారులు రాబోయే సంవత్సరం నాటికి తమ ఆదాయం పెరుగుతుందని భావిస్తూ ఉన్నారు. రాబోయే సంవత్సరంలో తాము మరింత (66%) పొదుపు చేయగలమని మరియు మరింత పెట్టుబడి (66%) పెట్టగలమని మూడింట రెండు వంతుల మంది పేర్కొన్నారు. వినియోగదారుల సెంటిమెంట్లో ఈ తేలికైన మరియు ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి పథం ద్వారా ఆజ్యం పోసింది, సంపాదన సామర్థ్యంలో పెరుగుదల మరియు ఆదాయ వృద్ధిపై సానుకూల అవగాహన ఉంటుందని వినియోగదారులు తమ అభి ప్రాయాన్ని తెలియ జేశారు.




## ఆల్వాల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భాగ్య రెడ్డి వర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆల్వాల్ లోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమం లో పాత్రికేయులు భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితజాతి చైతన్యానికి, దళితుల వికాశానికి అలుపెరుగని పోరాటం చేసిన మహ నీయుడు భాగ్యరెడ్డి వర్మ అనికొనియాడారు. ఇప్పటికి చాదర్ ఘాట్ రోడ్ లోని ఆది హిందూ భవన్లో బాలికల పాఠశాలను నెలకొల్పారని,. అట్టి పాఠశాలని ప్రస్తుతం వారి వారసులు కొనసాగిస్తున్నారన్నారు.. ఈ కాఢ్యక్రమంలో అధ్యక్షులు రాములు, మధుసూదన్ రెడ్డి, ఆస శ్రీ రాములు, చంద్ర శేఖర్, మల్లేష్, నరేందర్ రెడ్డి, ఉపేందర్, శివకుమార్, సురేందర్ రెడ్డి, అనిల్ రాజు పాల్గొన్నారు.

## కాశ్మీర్ అందాలతో సమ్మర్ ఉత్సవ మేళా

**ఐమాక్స్ పక్కన హెచ్ఎండిఏ మైదానంలో సమ్మర్ ఉత్సవ్ మేళా ప్రారంభం**



హైదరాబాద్,మేజర్ న్యూస్ : నగరవాసులకు కాశ్మీర్ అందాలను పరిచయం చేస్తూ అత్యంత అద్భుతంగా ఏర్పాటుచేసిన సమ్మర్ ఉత్సవ్ మేళా బుధవారం సాయంత్రం ప్రారంభమైంది. కాశ్మీర్ మంచు కొండల్లోని అద్భుత సన్నివేశాలను కళ్లకు కట్టినట్లు పరిచయం చేస్తూ ఐమాక్స్ పక్కన, హెచ్ఎండిఏ మైదానంలో ఏర్పాటుచేసిన సమ్మర్ ఉత్సవ్ మేళ నగరవాసులను అలరించేందుకు సిద్ధమైంది. గత 20 సంవత్సరాలుగా ప్రతి ఏటా వివిధ ప్రత్యేక అనుభూతులను పరిచయం చేస్తూ, కొనసాగుతూ వస్తున్న సమ్మర్ ఉత్సవ్ మేళ ఈ సంవత్సరం కాశ్మీర్ అందాలను పరిచయం చేయడంతో పాటు, మైనస్ డిగ్రీ చలిలో ఎగ్జిబిషన్ ప్రవేశ ద్వారం, ప్రత్యేక టన్నల్ గుండా వెళ్తూ కాశ్మీర్ అందాలను తిలకించేలా నిర్వాహకులు మిర్జా రఫీక్ బేగ్ అద్భుతంగా ఏర్పాట్లు చేశారు. వీటితోపాటు అమ్యూజ్మెంట్ రైడ్స్, వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన వ్యాపారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. కుటుంబ సమేతంగా నగరవాసులను సమ్మర్ ఉత్సవ్ మేళా ఆకట్టుకుంటుందని నిర్వాహకులు తెలిపారు. సమ్మర్ ఉత్సవ్ మేళా ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, హెచ్ఎండిఏ, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులకు నిర్వాహకులు మిర్జా రఫీ బేగ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాశ్మీర్ అందాలను నగరవాసులకు మరింత చేరువ చేస్తున్న ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమ్మర్ ఉత్సవ్ మేళా ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని నగరవాసులు ఉపయోగించుకోవాలని మిర్జా రఫీక్ బేగ్ తెలిపారు.



## మందుబాబులకు రెండు రోజుల జైలు శిక్ష

ఎల్బీనగర్,మేజర్ న్యూస్: ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు 1) మట్టపల్లి సంతోష్, కరివిరాల, నల్గొండ జిల్లా, 2) పాశం రఘు, రాయిచూర్, మహబూబ్ నగర్, 3) గుజ్జర్ సుఖ్ వీర్ సింగ్, అహ్మదాబాద్, గుజరాత్ , మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుపడ్డారు(2వ సారి). వీరిని 6 , హాజరు పరుచగా రంగారెడ్డి జిల్లా జడ్జి గోపిక నాగ శ్రావ్య మందుబాబులకు రెండు రోజుల జైల్ శిక్ష విధించారని ఎల్బీనగర్ ట్రాఫిక్ సిఐ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడుపరాదు, నడిపిన వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నిమ్నజాతుల వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ




**కొత్తపల్లి మేజర్ న్యూస్ :** స్వర్గీయ భాగ్య రెడ్డి వర్మ జయంతి వేడుకలను కొత్తపల్లి మండలంలోని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలతో నివాలులర్పించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ,భాగ్యనగరం నడిబొడ్డున ఉదయించిన పీడిత వర్గాల భానుడు భాగ్యరెడ్డి వర్మ. దళితుల అభ్యున్నతి కోసం,అంటరాని అసమానతల నిర్మూలన కోసం నిరంతరం శ్రమించిన మహోన్నతుడని గుర్తుచేశారు.దళితులు అంటరాని వారు కారని, ఆదిహిందువులని ఆనాడే అనేక సభల్లో చాటిచెప్పిన బుద్ధిజీవి. దళితులను అంటరాని వారిగా పరిగణించే అగ్రవర్ణాల వాళ్ళు ఈ దేశానికి మధ్య ఆసియా నుండి వలసవచ్చినవారని, అనాదిగా దళితులు ఈదేశపు మూలవాసులని చాటిచెప్పారని, గుర్తుకు చేసుకున్నారు. అంటరాని తనం, దేవదాసి జోగిని వ్యవస్థ,వంటివి నిర్మూలన కోసం నిరంతరం శ్రమించిన సంఘసంస్కర్త అన్నారు. దళితులు అజ్ఞానం, అవిద్య వల్లే అసమానతలకు, వెనకబాటుకు గురవుతాన్నారని, దళితుల కోసం, మరియు ప్రత్యేకంగా బాలికల కోసం పాఠశాలలు నెలకొల్పి విద్యనందించిన మేధా సంపనుడని ఈసందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కొత్తపల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నరేష్, శ్రీను, చందు, రామకృష్ణ, సరోజ, విద్యార్థి విద్యార్థినులు మహేష్ పాల్గొనడం జరిగింది.

## గ్రామ దేవతల పండుగ విందులో హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతయ్య



**ధరూర్ మేజర్ న్యూస్** ధరూరు మండలం పల్చర్ల గ్రామంలో సవరమ్మ దేవరకు హాజరయ్యారు. కేటి దోడ్డి మండలం మైలగడ్డ మరియు నందిన్నె గ్రామంలో సౌరమ్మ మారెమ్మ దేవర్లకు హాజరయ్యారు. గట్టు మండలం ఇందువాసి గ్రామంలో ఇంజమ్మ అమ్మ దేవరకు హాజరయ్యారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరవాయి కృష్ణారెడ్డి, జాంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గుడ్డెం దొడ్డి నర్సింలు, ఆనంద్ గౌడ్, నందిన్నె ఆంజనేయులు, వెంకటాపురం తిమ్మారెడ్డి, మైలాగడ్డ ఎంపిటిసి మహేష్, బలిగెర భజరన్న, బోయలగూడం ఓంకారం, ఎల్కూర్ నరసింహులు,ఓబులంపల్లి పర్ష, శెట్టి ఆత్కూర్ లక్ష్మణ, బీరెల్లి మాజీ సర్పంచ్ జయన్న, గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆలయ ప్రధాన అర్చకులు మృతి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి దేవస్థానం ప్రధాన అర్చకులు వెంకటేశ్వర చార్యులు (62 )బుధవారం కురుమూర్తి గ్రామంలో గుండెపోటు తో మృతి చెందారు. ఈయన 1995 నుంచి శ్రీ కురుమూర్తి దేవస్థాన ప్రధాన అర్చకులుగా విధులు నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. హఠాత్తుగా గుండెపోటు కు గురి కావడంతో ఆయన కన్నుమూశారు. దేవస్థానం తరపున ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి ప్రధాన అర్చకులు అంత్యక్రియలు పాల్గొన్నారు.

## నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : బిఎంపీఓ వెంకటేష్





**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీవో వెంకటేష్ అన్నారు. బుధవారం మండలంలోని మర్రిపల్లి, గోకారం, చంద్రాయన్పల్లిలో పంచాయతీ కార్యదర్శులలతో కలిసి ఎంపీవో వెంకటేష్ నర్సరీలు, వైకుంఠ దామాలు, కంపోస్ట్ షెడ్డులను పరిశీలించారు. ఎంపీవో మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస నిండడంతో గ్రామాల్లో సీజన్ వ్యాధులు రాకుండ పారిశుద్ద పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకుంటే సిజనల్ వ్యాధులు దరిచేరవన్నారు.. నర్సరీలో పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి చనిపోయిన మొక్కల స్థానంలో బ్యాగుల్లో కొత్త విత్తనాలు నాటాలని అన్నారు. నర్సరీలు, వైకుంఠ దామాలు, డంపింగ్ యార్డుల నిర్వహణలపై పంచాయతీ కార్యద్శులతో అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రవిశంకర్ శ్రీ ఫణి చెన్నకేశవులు పాల్గొన్నారు.

# కలహాలతో కడతిరిన రెండు నిండు ప్రాణాలు

### - తల్లి కూతురు ఆత్మహత్య - భూమి తగాదాలు, కుటుంబ కలహాలే కారణం...!

### - ఏ-బుడిదపాడులో విషాదచాయలు



**మనవపాడు మేజర్ న్యూస్ :** కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపనకు గురై రెండు నిండు ప్రాణాలు కడతీరిన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లా మనవపాడు మండల పరిధిలోని ఏ-బుడిదపాడు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... ఏ-బుడిదపాడు గ్రామానికి చెందిన మాల నరసింహులు 45 తన భార్య వరలక్ష్మి 39, కూతురు అనురాధ 18 కుటుంబ కలహాల నేపథ్యంలో ముగ్గురు కలిసి ఆత్మహత్య చేసుకోవాలని నిన్న సాయంత్రం (మంగళవారం) 6 గంటల సమయంలో ఇంట్లోనే పురుగుల మందు సేవించారు. ఈ సంఘటనలో వరలక్ష్మి అనురాధ పరిస్థితి తీవ్రంగా ఉండడంతో హుటాహుటిన స్థానికులు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందేలోపే ఇద్దరు మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మాల నరసింహులు మాత్రం ఆత్మహత్య చేసుకోవాలని భావించి పురుగుల మందు తాగలేక పోయాడని.. తన కళ్ళ ముందు భార్య కూతురు చనిపోవడంతో కుప్ప కూలిపోయాడు. గత కొన్ని రోజులుగా మాల నరసింహులుకు తన అన్నదమ్ముల మధ్య భూమి తగాదాలు, కుటుంబ కలహాలు జరిగాయి. ఎన్నోసార్లు ఒకరిపై ఒకరు దుర్భాషలాడుకోవడం గొడవలు చేసుకోవడం జరిగింది. కూతురు, కొడుకు చదువు కోసం పెళ్లి కోసం చాలా ఇబ్బందులు గురవుతున్నామని, తమకు వారసత్వం కింద ఇచ్చిన భూములు సీలింగ్ ఉండడంతో ఎవరు కొనడం లేదని భావించి ఎన్నోసార్లు అన్నదమ్ములతో మాల నరసింహులు ప్రాధేయపడ్డాడు. తన కుటుంబాన్ని ఎవరు కూడా సహకరించడం లేదని భావించి మంగళవారం కుటుంబ సభ్యుల మొత్తం కలిసి చనిపోవాలని పురుగుల మందు సేవించినట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనలో తల్లి కూతురు మృతి చెందారు. కొడుకు హైదరాబాద్లో చదువుకుంటున్నట్లు తెలిసింది. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి

## ఊర్ల దేవర్ల సందర్భంగా గ్రామదేవతలను దర్శించుకున్న గొంగళ్ళ రంజిత్ కుమార్






**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఆయా గ్రామాలలో గ్రామ దేవతల దేవర సందర్భంగా పార్చర్ల లో సవారమ్మఅవ్వని, ఇందువాసి లో ఇంజమ్మ అవ్వను, రాయపురంలో పెద్దమ్మ వ్వను ను, మన్నాపురంలో మరియు ధరూర్ మండల కేంద్రంలో సవరమ్మవ్వను,అల్లపాడు కర్రెమ్మవ్వ, సవరమ్మవ్వలను దర్శించుకున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు శ్రీనివాస్ యాదవ్, విష్ణు, ప్రేమ్ రాజ్, బలరాం నాయుడు, రంగస్వామి, లక్ష్మన్న, వెంకట్ రాములు, బంగి పరుష, రాముడు, అంజి, రామాంజనేయులు, గోపాల్ రమేష్, సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో జీలుగా విత్తనాలు : ఏవో గణేష్ రెడ్డి



**నర్వ మేజర్న్యూస్:** వానకాలం సీజన్కు రైతులకు జీలుగా విత్తనాలు నర్వ మండల ఆగ్రో రైతు సేవ కేంద్రం నందు పంపిణీకి సిద్ధంగా 50 బస్తాలు జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అని బుధవారం ఏవో గణేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు జీలుగు విత్తనాలు వాడడం వల్ల భూసారం పెరిగి పొలానికి బలం చేకూరడంతో పాటు పంట దిగుబడి పెరుగుతుందన్నారు సబ్సిడీలో భాగంగా జీలుగు విత్తనాలు 30 కేజీల బస్తా ధర కేవలం 1116 రూపాయలు చెల్లించి రైతులు లబ్ధి పొందాలన్నారు. జీలుగా విత్తనాలు కావలసిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్, భూమి పాసుబుక్కు జిరాక్స్ మీ గ్రామ ఏ ఈ ఓ దగ్గర పర్మిట్ తీసుకొని పిఏసిఎస్ నర్వ లేదా ఆగ్రో రైతు సేవ కేంద్రం నర్వ నందు విత్తనాలు ఉన్నాయి. కావున మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

# చెరువులో నీరున్నా...ప్రయోజనం సున్నా

**- డ్రైనేజీ నీటితో కలుషితమవుతున్న చెరువులు - చెరువుల నియంత్రణలో అధికారులు,ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 22):బాలాపూర్ మండల పరిధిలోని జల్ పల్లి పరిసర ప్రాంతాల చెరువులు మురుగు కూపాలుగా మారుతున్నాయి. చెరువుల్లో మురుగు నీరు, కలుషిత జలాలు కలవకుండా చర్యలు చేపట్టాల్సిన అధికారులు,ప్రజాప్రతినిదులు పట్టించుకోవడం లేదు.ఫలితంగా చెరువులు విషపూరితంగా మారుతున్నాయి.పలు కాలనీ నుంచి కలుషిత, డ్రైనేజీ నీటిని నేరుగా వాటిలోకి వదులుతుండడంతో చెరువు నీళ్లు దుర్గంధ భరితంగా మారుతున్నాయి.దీంతో చెరువుల నిండా నీరున్నా వాటిని వాడుకోవడానికి పనికి రాకుండా పోతున్నాయి. ఇంత జరుగుతున్నా వాటిని నియంత్రించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.ఒకప్పుడు స్థానిక ప్రజలకు సాగు,తాగు నీరు అందించిన చెరువుల్లోని నీరు ప్రస్తుతం పూజకు పనికి రాని పువ్వులుగా మారాయి.వర్షం నీటితో నిండు కుండలా ఉండాల్సిన చెరువులను కనీసం మిషన్ కాకతీయ కింద చెరువుల్లో పూడికతీత పనులు కూడ చేపట్టడం లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.పాలకుల నిర్లక్ష్య ధోరణి వల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరని పరిస్థితి నెలకొంది. చెరువుల్లో మురుగు, కాలుష్య జలాలు చేరడంతో కనీసం మూగజీవాలకు దాహం తీర్చని స్థితిలో ఉన్నాయి.జల్ పల్లి పరిధిలోని పెద్ద చెరువు, షాహిన్ నగర్ లోని బుర్హాన్ ఖాన్ చెరువు,గుర్రం చెరువు, బాలాపూర్ పెద్ద చెరువు లు గతంలో ఎన్నో ఏళ్లుగా స్థానిక ప్రజల అవసరాలను తీర్చాయి. కాగా ఈ చెరువుల పరిస్థితి ప్రస్తుతం కలుషిత నీటితో కంపుకొడుతున్నాయి. మురుగు కుంటల్లా మారాయి. అదేవిధంగా జల్ పల్లి మున్సిపాలిటి పరిధిలోని చెరువులు కూడ వర్షాకాలంలో వరద నీటితో నిండినా ఉపయోగం లేకుండా పోతోంది. చెరువుల్లో నీరు నిరుపయోగంగా మారడంతో పాలకుల నిర్లక్ష్యం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చెరువుల్లో నీరు పశువుల దాహం తీర్చటానికి, బట్టలు ఉతకటానికి, స్నానాలు చేయటానికి కూడ ఉపయోగపడని విధంగా మారిపోయాయి.చెరువుల సుందరికీకరణలో భాగంగా వాటి పరిసరాల్లో పచ్చదనాన్ని పెంపొందించి అందంగా తీర్చిదిద్దుతామని ప్రచారం చేసుకునే ప్రజాప్రతినిధులు మందుగా చెరువు నీటి శుద్దికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతూన్నారు.మురుగునీటీతో కంపు కొడుతున్న చెరువు పరిసరాల్లోకి వెళ్లాలంటేనే ముఖానికి మాస్కు ధరించాల్సిన పరిస్థితి నెలకొంది.

:చెరువుల్లోకే నేరుగా డ్రైనేజీ పైపులు:

పాలకుల నిర్లక్ష్యం కారణంగా నేడు బాలాపూర్ మండల పరిధిలో ని జల్ పల్లి పెద్ద చెరువు, బుర్హాన్ ఖాన్ చెరువు, గుర్రం చెరువులు పూర్తిగా డ్రైనేజీ నీటితో కలుషితమవుతున్నాయి. ఒక్కసారి నీటితో నిండితే ఐదేళ్ల పాటు సాగుతో పాటు సంపూర్ణ భూగర్భ జలాలు అందించే ఈ చెరువులు కలుషితం కావటానికి పాలకుల అలసత్వమేనని స్థానికులు వాపోతున్నారు. స్థానికంగా ఉన్న పలు కాలనీల డ్రైనేజీ పైప్‌లైన్‌లను నేరుగా చెరువులోకి కలపటంతో చెరువు నీరు మొత్తం కలుషితమవుతున్నాయి. రోజురోజుకూ చెరువులో చేరుతున్న మురుగు వల్ల ఆ నీటిని తాకలేని పరిస్థితి నెలకొంది. చెరువు సమీపంలో కొత్తగా ఏర్పడుతున్న కాలనీల నుంచి వచ్చే డ్రైనేజీ నీరు బయటికి పంపించటానికి చేపట్టాల్సిన చర్యలు తీసుకోకపోవడంతో కాలనీ వాసులు డ్రైనేజీ పైప్‌లైన్లను చెరువు పరిసరాల వరకు ఏర్పాటు చేసి వదిలేస్తున్నారు. దీంతో అక్కడి నుంచి మురికి మొత్తం చెరువులోకి ప్రవేశించి చెరువు నీరు కలుషితమవుతోంది.జల్ పల్లి పెద్ద చెరువులో జల్ పల్లి పాత గ్రామం, నూతన కాలనీలు, వాదీ ఏ ముస్తఫా, వాదీ ఏ హదిస్, మామిడి పల్లి, ఆర్‌ఆర్ మసాలా వద్ద ఉన్న పరిశ్రమల వ్యర్థ జలాలు, పహాడిషరీఫ్, గ్రామాల మురుగు నీరు మొత్తం జల్ పల్లి చెరువులోకి చేరుతుంది, బుర్హాన్ ఖాన్ చెరువులో ఉస్మాన్ నగర్, అలియన్ కాలనీ, హబీబ్ కాలనీ, వాదీ ఏ ఓమర్, మరో పది బస్తీలా మురుగు నీరు చేరుతుంది, బాలాపూర్ పెద్ద చెరువులో మల్లా పూర్, సుల్తాన్ పూర్, పరిసర కాలానీల మురుగు నీరు చేరుతుంది.గుర్రం చెరువు లో బార్కస్, సలాల, కొత్త పేట్, గ్రీన్, డ్రీమ్, సిటీలు, మెట్రో సిటీ, సిపిఎన్ఆర్, నక్షత్ర, బాలాపూర్ గ్రామంలో ని మురుగు నీరు చేరుతుంది. ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా చెరువుల సుందరికరణ కు బదులు మురగు నీరు చెరువులలో వెళ్ళ కుండా ప్రత్యేక లైన్ వేసి మురుగు నీరు చెరువులలో చేరకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బీజేఎంసీలోని ఐదవ వార్డులో జోరుగా అక్రమ నిర్మాణాలు

**- పట్టించుకోవడంలో అధికారుల విఫలం - పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్న కార్పొరేటర్, ఉన్నతాధికారులు**

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు జీ ప్లస్ టూకు.. నిర్మాణాలేమో జీ ప్లస్ 5 కు చేస్తున్నారు.. రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీ లో లేని విధంగా బీజేఎంసీలో ఈ తంతు కొనసాగుతుంది. ఇలా అక్రమ నిర్మాణదారులు ఇలా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపట్టి ఇటు రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం చేకూరుస్తున్నారు. కార్పోరేషన్‌లో పెద్ద సంఖ్యలో అనుమతులు లేని భవంతులు నిర్మితమవుతున్నాయి. అయినా అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. కార్పోరేషన్ పరిధిలోని ఐదవ వార్డులోని హైదర్‌షాకోట్ కపిలానగర్ కాలనీలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. అనుమతులు తీసుకోకుండా భవన నిర్మాణదారులు నిర్మిస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు. రెండంతస్తుల వరకు అనుమతులు తీసుకొని ఆరు నుంచి ఏడు అంతస్తులు నిర్మిస్తున్నారు. స్థానికంగా ఓ కార్పొరేటర్ ఈ నిర్మాణాలకు సహకరిస్తున్నారు. ఇలా కార్పొరేటర్, అధికారులు నిర్మాణాలకు సహకరించడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# నేడు విద్యుత్ నిలిపివేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్( మే 22 )ఆమనగల్లు విద్యుత్ సబ్ డివిజన్ లోని ఈనెల 23.05.2024 నాడు 11కెవి జంగా రెడ్డిపల్లి లైన్ ప్రాంతంలో చెట్లు తొలగించే కార్య క్రమంలో భాగంగా ఆ ప్రాంత ఫీడర్ పైన ఉన్న ఇండస్ట్రీస్ కి ఉదయం 9.00 గం.ల నుండి మధ్యాహ్నం 12.00 గం.ల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందినీ కరెంట్ ఏఈ సీతారాములు తెలిపారు. అదేవిధంగా 11కెవి ఆమనగల్ రూరల్ లైన్ లలో మధ్యాహ్నం 2.00 గం.ల నుండి 5.00 గం.ల వరకు మేడిగడ్డ, సంకటొనిపల్లి లో విద్యుత్ అంతరాయం ఉంటుందనీ ఆయా ప్రాంత లవిద్యుత్ వినియోగదారులుసహకరించాలని ఆయన కోరారు.

# గిరిజన సమస్యలను పరిష్కరించండి

**జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ ను కోరిన యాచారం బిజెపి నేతలు**



యాచారం మేజర్ న్యూస్ ( మే 22): తెలంగాణ రాష్ట్రం లో గిరిజన సమస్యలను పరిష్కరించాలని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ను మర్యాదపూర్వకంగా బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్. ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు సభావత్ గణేష్ నాయక్ కలిసి మాట్లాడారు. ఆయన స్పందించి గిరిజన సమస్యలపై తప్పకుండా న్యాయం చేస్తానని బిజెపి నేతలకు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో ఎస్టి రిజర్వేషన్లు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సప్పావత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన ఇర్విన్ పాఠశాల 22మంది విద్యార్థులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 22): మాడ్గుల మండలం ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 22మంది విద్యార్థినీ, విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వతాలు, టియూటిఎఫ్ ఉపాధ్యాయసంఘం రాష్ట్ర కోశాధికారి పులికంటి మొగులయ్యలు తెలిపారు. ప్రతియేటా కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పరీక్షలో ఇర్విన్ జడ్‌పిహెచ్‌ఎస్‌కు చెందిన 22మంది విద్యార్థులు అర్హత సాధించి రంగారెడ్డి జిల్లాలోనే ద్వితీయస్థానంలో నిలిచినట్లు వారు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మాడ్గులలో ఒక ప్రకటన ద్వారా నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన విద్యారుల్లో ఇర్విన్ తాజా మాజీవార్డుసభ్యులు కొప్పుల శివరాజ్‌గౌడ్ కుమారుడు కొప్పుల సాయిచరణ్‌గౌడ్‌తో పాటు జడ్‌పిహెచ్‌ఎస్‌కు చెందిన మరో 21మంది విద్యార్థినీ, విద్యార్థులున్నట్లు వివరించారు. ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థికి ప్రతినెల వెయ్యి రూపాయల చొప్పున 5 సంవత్సరాల వరకు కేంద్ర ప్రభుత్వం ఉపకారవేతనాన్ని అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే తమ పాఠశాలకు చెందన 48మంది విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికై స్కాలర్‌షిప్‌లు పొందుతుండగా ఇటీవల ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన పరీక్షలో 22మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు పర్వతాలు, టియూటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి పులికంటి మొగులయ్యలు తెలిపారు.

# శాసన మండలికి ప్రశ్నించే గొంతుకను పంపుదాం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మే 22): శాసన మండలిలో ప్రశ్నించే గొంతుక ప్రేమేందర్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తులను చట్ట సభలకు పంపడం ద్వారా మన సమస్యలను పరిష్కరింపజేసుకుందామని బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో ప్రేమేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. సిద్ధాంతంకోసం ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న వ్యక్తి ప్రేమేందర్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తిని చట్ట సభకు పంపితే ప్రజాస్వామ్య విలువలు కాపాడినవారమవుతామన్నారు. ప్రజలు బీజేపీ బలపరిచిన ప్రేమేందర్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌతంరావు, గిరివర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం కేసు నమోదు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 22 )ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం వృద్ధుడు అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించి ఆమనగల్ ఎస్సై బలరాం తెలిపిన విరాలు ఇలా ఉన్నాయి. తెల్గమల్ల జంగయ్య 67 వృద్ధుడు ఆమనగల్లు పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో తన కూతురు ఇంటికి ఈనెల 20 న వచ్చాడు. అనంతరం 21న ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బంధువుల, స్నేహితుల ఇండ్లలో వెతికిన ఆచూకీతెలియకపోవడంతో బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. జంగయ్య మానసిక స్థితి బాగాలేదని ఆచూకీ దొరికితే తమకు సమాచారం ఇవ్వాలని ఆమనగల్ పోలీసులు తెలిపారు.

# ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆలయ అభివృఎద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ లోని శివాలయం - నల్ల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయం, ఆలయ ముఖద్వారం గురించి చర్చించడం జరిగింది. అదే విధంగా 31, 32, 33 డివిజన్ల లోని సమస్యల గురించి కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ పితాని శ్రీనివాసరావు, ఎమ్. వెంకటేశ్వర రావు, డాలినాయుడు, లక్ష్మణ, రమణ, ఎన్.బాలకృఎష్ణ, రామచంద్ర నాయక్, శేషప్రసాద్, సత్యనారాయణ, సుధాకర్, సుదర్శన్, ప్రభాకర్ రెడ్డి, సాంబశివరెడ్డి, నాగభూషణం, ఉష, 31, 32, 33 డివిజన్ల ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు రాజీవ్ గృఎహకల్ప వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై హిమాయత్ నగర్ జలమండలి డీజీఎంకు వినతి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వర్షాకాలం రానున్న నేపథ్యంలో బస్తీలలో నెలకొని ఉన్న మంచినీరు ,డ్రైనేజీ, మ్యాన్ హోల్ సమస్యలను పరిష్కరించాలని జలమండలి డీజీఎం సన్యాసిరావు, మేనేజర్ మహేందర్ రెడ్డి లకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ ఆధ్వర్యంలో బస్తీ వాసులు వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు రామన్ గౌడ్ మాట్లాడుతూ... బస్తీ వాసులు పూర్ణచంద్రరావు, జోసెఫ్ లు తెలిపిన సమస్యలను జలమండలి అధికారులు తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ కు పక్కనే ఉన్న భగీఖాన బస్తీలో ఉన్న కలుషిత త్రాగు నీటి సమస్యను, వైఎంసిఏ చౌరస్తా, హిమాయత్ నగర్ వై జంక్షన్ లో పొంగిపొర్లుతున్న డ్రైనేజ్ సమస్యను, మ్యాన్ హోల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి కమిషనర్ వర్షాకాలానికి ముందే బస్తీలలో ఈ సమస్యలను పరిష్కరించాలని పదేపదే చెబుతున్న విషయం అందరికి తెలిసిందేనని అన్నారు. ఈ సమస్యలు ప్రతి ఏటా వర్షాలు పడుతున్న సమయంలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వాపోయారు. కనుక జలమండలి, సేవరేజ్ అధికారులు సమన్వయంతో వర్షాలు ప్రారంభం అయ్యే మునుపే ఈ సమస్యలపై దృఎష్టి పెట్టి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే మళ్లీ అవే సమస్యలు పునరావృఎతమై ప్రజలతో పాటు పిల్లల ప్రాణాలు సైతం పోయేటువంటి అవకాశం ఉన్నదని అధికారులను హెచ్చరించారు. తక్షణమే బస్తీ వాసులు తెలిపిన సమస్యలపై పరిష్కారం దిశగా సన్నద్ధమవ్వాలని రామన్ గౌడ్ అధికారులను ఆదేశించారు. లేనిపక్షంలో తాము జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ఎదుట తమ నిరసనను సైతం తెలిపేందుకు వెనకాడమని హెచ్చరించారు.

## ఎలోర్డా కప్ పోటీల్లో బంగారు పతకాన్ని సాధించిన బాక్సర్ నిఖత్ జరీన్‌ను సన్మానించిన కమిషనర్ రోనాల్డ్ రోస్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) బాక్సర్ నిఖత్ జరీన్ జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ను మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా నిఖత్ జరీన్ ను జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోజ్ సన్మానించారు. ఇటీవల కజకిస్తాన్ లో జరిగిన ఎలోర్డా కప్ పోటీల్లో 52 కేజీల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో విజేతగా నిలిచి బంగారు పతకాన్ని సాధించిన బాక్సర్ నిఖత్ జరీన్ ను బుధవారం తన ఛాంబర్ లో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విజేతగా నిలిచి బంగారు పతకాన్ని సాధించినందుకు అభినందించారు.

మున్ముందు హైదరాబాద్ పేరు ప్రతిష్టలు దిశ, దిశల వ్యాపించేలా, దేశగౌరవం ఇనుమడించేలా బాక్సింగ్ క్రీడలో మరింత రాణించాలని కమిషనర్ అభిలాషించారు. ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని, క్రీడారంగ అభివృఎద్ధికి జిహెచ్ఎంసి కూడా కృఎషి చేస్తున్నది. బాలబాలికల క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక సమ్మర్ కోచింగ్ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్పోర్ట్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఆర్. ప్రేమ్ రాజ్, మాజీ ట్రెజరర్ కె .మహేశ్వర్, తెలంగాణ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాబురావు సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ బుక్ ఫెయిర్ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కవి యాకూబ్, ఆర్.వాసు





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రతిష్టాత్మకంగా 37 సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న హైదరాబాద్ బుక్ ఫెయిర్ సంస్థ జనరల్ బాడీ సమావేశం మంగళవారం రోజు జరిగింది. గత సంవత్సరం వరకు జరిగిన కార్యక్రమాలపై, ఆదాయవ్యయాలపై సమీక్ష నిర్వహించి సభ్యుల ఆమోదం పొందింది. గత రెండు సంవత్సరాలుగా బాధ్యతలు నిర్వహించిన కమిటీకి ధన్యవాద తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ రాబో యే రెండు సంవత్సరాలకు కొత్తగా కార్యవర్గాన్ని ఎన్నుకుంది. నూతన అధ్యక్షులుగా కవియాకూబ్, ఉపాధ్యక్షులుగా శోభన్ బాబు, మలుపు' బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నవతెలంగాణనుండి ఆర్. వాసు, సహాయ కార్యదర్శులుగా సూరిబాబు, మంచిపుస్తకం' సురేష్, కోశాధికారిగా నవచేతన' నారాయణరెడ్డి ఎన్నికయ్యారు. ఆయా ప్రచురణ సంస్థలనుండి జనార్ధన గుప్తా, విజయరావు, మధుకర్, కోటేశ్వరరావు, శ్రీకాంత్, భూమి' శ్రీనివాస్, సాంబశివరావు, కుమార్ -ఎనిమిది మందితో ఎగ్జిక్యూటివ్ బాడీ ఏర్పాటు అయ్యింది. బుక్ ఫెయిర్ ఎన్నికలు ఎమెస్కో విజయకుమార్, వీక్షణం' వేణుగోపాల్ ల నిర్వహణలో జరిగాయి.

# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను తీర్చేందుకు వారికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి అవసరాలకు అనుగుణంగా వసతులు కల్పిస్తూ, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృఎషి చేస్తానని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ ప్రజలు తన దృఎష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృఎషి చేస్తానన్నారు.

# నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : 33/11కేవీ అలీప్ ఎస్ఎస్ 11కేవీ మధుర నగర్ ఫీడర్ పరిధిలో నేడు ఉదయం 11.00 గంటల నుండి 12.30 గంటల వరకు, అలాగే 33/11 ప్రశాంతి హిల్స్ ఎస్ఎస్ 11కేవీ లేక్ వ్యూ కాలనీ ఫీడర్ పరిధిలో సాయంత్రం 03.00 గంటల నుండి 04.30 గంటల వరకు అంభా భవాని హోటల్, మోర్ సూపర్ మార్కెట్, లేక్ వ్యూ కాలనీ, విజేత సూపర్ మార్కెట్, సాయి బాబా టెంపుల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ప్రగతి నగర్ ఏఈ డి. సమ్మయ్య ఓ ప్రకటనలో తెలియజేశారు.

# దివంగత తోట మల్లారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఈటల రాజేందర్



ఆల్వాల్, మేజర్ న్యూస్ : బొల్లారం, బటన్ గూడ లో నివాసం ఉంటున్న తోట మల్లారెడ్డి( 83), ఇటీవల మరణించారు. బుధవారం ఆయన దశ దిన కర్మను కొంపల్లి లోని చంద్ర రెడ్డి గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, మాజీ మంత్రి, భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గ ఎమ్.పి. అభ్యర్థి ఈటల రాజేందర్ హాజరయ్యారు. తోట మళ్ళా రెడ్డి చిత్ర పటానికి నివాళులార్పించిన అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్రకమానికి రాజేందర్ తో పాటు చింతల మాణిక్య రెడ్డి, రాజా మల్లారెడ్డి, రాజి రెడ్డి, మైపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072